కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda
సంపుటి : 04 సంచిక :154 | శుక్రవారం 06 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


3 లో

సోదరుడు మోహన్ గృహ ప్రవేశానికి ఎంపీ వద్దిరాజు హాజరు


3 లో

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు అస్వస్థత

## మల్లు రవిపై ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిస్తాం.. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక ప్రకటన


2 లో



# ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తేంటో ప్రపంచం చూసింది

• ఎన్డీఏ 11 ఏళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి: మంత్రులకు మోడీ ఆదేశం • పాత ప్రభుత్వాలతో పోలికలు వద్దు - ఇప్పుడిదే కార్యాచరణ సమయం • సెంట్రల్ విస్టా సచివాలయానికి మారే మార్గంలో కేంద్ర మంత్రిత్వ శాఖలు • కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తేంటో ప్రపంచానికి తెలిసిందని ప్రధాని మోడీ అన్నారు. బుధవారం మోడీ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సహచర మంత్రులకు ఆపరేషన్ సిందూర్ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో వివరించారు. ఈ ఆపరేషన్ ద్వారా ప్రపంచ దేశాలు మన బలాన్ని చూశాయని గుర్తుచేశారు.

2 లో

# అందాల పోటీలతో తెలంగాణ సంస్కృతిని కించపరిచారు: ఎమ్మెల్సీ దాసోజు

●తెలంగాణ సంస్కృతిని అవమానించిన అందాల పోటీలు: సీఎం క్షమాపణ చెప్పాలంటూ దాసోజు డిమాండ్ ●మిస్ ఇంగ్లాండ్ వెనక్కి తగ్గడంపై రాష్ట్ర ప్రతిష్టకు దెబ్బ ● అందాల పోటీల వెనుక రియల్ ఎస్టేట్ దందా? ● మహిళ అవమానంపై మౌనంగా బీజేపీ, కాంగ్రెస్ సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టి నిజం వెలికితీయాలి - దాసోజు


2 లో


2 లో

## ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ, రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలు. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు.

# బీద రైతుల కడుపు కొడుతారా..?

●బీద రైతులపై దాడులు - బడాబాబులకు భూముల బహుమతి ● ఇథనాల్ ఫ్యాక్టరీ కోసం రైతులపై పోలీసుల దాడి అమానుషం ●రైతులపై కేసులు - బౌన్సర్లపై ఎందుకు కాదు? ● రైతుల నిరసనలపై ప్రభుత్వ హింస పునరావృతం - హరీశ్‌రావు


2 లో

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** బీద రైతుల కడుపుకొట్టి, బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే భాద్యతను సీఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచుగా ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారు అని మండిపడ్డారు.

నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మందిని రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని మండిపడ్డారు.

## తొక్కిసలాట మృతులకు రూ.10 లక్షలు నష్టపరిహారం - ప్రకటించిన ఆర్సీబి

2 లో


2 లో

# నిధుల సమీకరణపై దృష్టి పెట్టాలె

: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** నిధుల సమీకరణపై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని ఆదేశించారు.

## TGSRTC తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

2 లో

# శభాష్ అబూబకర్

ఖమ్మం యువకునికి భారత నావికాదళంలో కీలకపదవి
సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతల స్వీకరణ
హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రముఖులు



**ఖమ్మం బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** స్థానిక శుక్రవార్ పేటకు చెందిన మహ్మద్ అబూబకర్ రెండు రోజుల క్రితం భారత నావికా దళంలో సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కృషి పట్టుదల తో ఉన్నత శిఖరానికి అదిరోహించిన అబూబకర్. అతడి తండ్రి గౌస్ వృత్తిరీత్యా ప్రైవేట్ ఎలక్ట్రిషన్. అబూబకర్ పదో తరగతి వరకు ఖమ్మం నగరంలోని ఆక్స్ ఫోర్డ్ స్కూల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్మీడియట్ విఖారబాదులో గల హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ కాలేజ్ లో చదివి, అనంతరం ఇంజనీరింగ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంజేసీఈటీ) నుండి 2022 సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించారు. అటు చదువుతోపాటు క్రీడల్లోనూ అబూబకర్ తనదైన ప్రతిభను చూపించారు.

2 లో



# తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

●పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం
●సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు

**హైదరాబాద్ బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల(జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ గారు అన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించ బోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు.

2 లో


2 లో

● వారి కోసం స్పెషల్ టీమ్స్ ●బాలికల రక్షణకు 'స్నేహ కమిటీలు' - స్వీయ రక్షణ కోసం కొత్త స్ట్రాటజీ ● చెత్తకుప్పల్లో శిశువులు కన్నీరు కక్కకూడదు ● బాల్య వివాహాలపై అవగాహన కల్పించండి - గ్రామ సభల్లో చట్టంపై చర్చించండి ● అంగన్వాడీలు దేశ భవిష్యత్తు నిలయం - సొంత భవనాలకు చొరవ చూపనున్న ప్రభుత్వం

# ఇకపై అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణే

# తొక్కిసలాట మృతులకు రూ.10 లక్షలు నష్టపరిహారం - ప్రకటించిన ఆర్సీబి


OFFICIAL STATEMENT
FROM ROYAL CHALLENGERS BENGALURU

The unfortunate incident in Bengaluru yesterday has caused a lot of anguish and pain to the RCB family. As a mark of respect and a gesture of solidarity, RCB has announced a financial support of INR 10 lakh to each of the eleven families of the deceased.

In addition, a fund called RCB Cares is also being created to support fans injured in this tragic incident.

Our fans will always remain at the heart of everything that we do. We remain united in grief.

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 11 మంది అభిమానులు మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్సీబీ యాజమాన్యం ముందుకు వచ్చింది. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది.

ఈ ఘటనలో గాయపడిన వారికి కూడా అండగా నిలవాలని ఆర్సీబీ నిర్ణయించింది. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేకంగా నిధులు సేకరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ దుర్ఘటనపై ఆర్సీబీ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆర్సీబీ తమ ప్రకటనలో పేర్కొంది. మీడియా కథనాల ద్వారానే ఇది తమ దృష్టికి వచ్చిందని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తెలిపింది.

"మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కష్ట సమయంలో మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం, దయచేసి అందరూ సురక్షితంగా ఉండండి" అని ఆర్సీబీ యాజమాన్యం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థించింది.

# అందాల పోటీలతో తెలంగాణ సంస్కృతిని కించపరిచారు: ఎమ్మెల్సీ దాసోజు

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** అందాల పోటీలు భారత సంస్కృతిని కించపరిచేలా జరిగాయని.. సీఎం రేవంత్‌రెడ్డి దేశానికి, రాష్ట్రానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మెగీ అందాల పోటీల నుంచి అవమానకార పద్ధతుల్లో వైదొలిగిన తీరు రాష్ట్ర ప్రతిష్టను మంట గలిపిందన్నారు. సీఎం ఇప్పటికే చెంపలు వేసుకుని మిస్ ఇంగ్లాండ్‌కు క్షమాపణ చెప్పి ఉండాల్సిందన్నారు. ఇతర దేశాల్లో ఇలాంటిది జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసేవారని.. ఇంత పెద్ద ఘటన జరిగినా ప్రభుత్వ పెద్దలు తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందరూ ఇండో పాక్ యుద్ధంపై ఉత్కంఠగా చూస్తుంటే రేవంత్ అందాల పోటీల వైపే మొగ్గారని విమర్శించారు. అందాల పోటీలను రేవంత్ కుటుంబ వ్యవహారంగా మార్చారని అన్నారు.

అందాల భామలు మరోసారి రాష్ట్రానికి రమ్మన్నా రారని మంత్రి పొన్నం ప్రభాకరే చెప్పారని అన్నారు. ఈ కేసుపై హ్యూమన్ రైట్స్ కమిషన్, ఉమెన్ కమిషన్ సుమోటోగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. భారత్ మాతాకీ జై అనే హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మహిళకు జరిగిన అవమానంపై స్పందించరా అని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య బలమైన బంధం ఉండడంతోనే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ కంపెనీలకు ప్రమోషన్ కోసం అందాల పోటీలు వ్యవహరించారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఈ పోటీల్లో ఎందుకు చొరబడ్డారని నిలదీశారు. సీసీ టీవీ ఫుటేజ్ బయటపెట్టే వరకూ ఊరుకునేది లేదన్నారు. ఆర్టీఐ కింద ఇప్పటికే దరఖాస్తు చేశామని, సోనియా, ప్రియాంక సైతం ఈ ఘటన మీద స్పందించాలన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతులపై పోలీసుల దమనకాండ సరైంది కాదన్నారు. రేవంత్‌రెడ్డి తన ఇష్టమొచ్చినట్టు భూ సేకరణ చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు..

# నిధుల సమీకరణపై దృష్టి పెట్టాలె

## : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** నిధుల సమీకరణపై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని ఆదేశించారు.

తన అధ్యక్షతన ఇవాళ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో శాఖల వారీగా అంశాలను ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ సమావేశం ప్రతివారం జరుగుతుందని, తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.


గురువారం జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిని వచ్చేవారం సమావేశంలో అంశాల వారీగా సమీక్షిస్తామన్నారు. సబ్ కమిటీ సభ్యుడు జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శభాష్ అబూబకర్

## ఖమ్మం యువకునికి భారత నావికాదళంలో కీలకపదవి

## సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతల స్వీకరణ

## హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రముఖులు



మొదటి పేజీ తరువాయి

ఆటలన్న పోటీలన్న ముందుండేవాడు .అదే తత్త్వం అతన్ని లక్ష్యాన్ని చేరుకునేలా చేసింది. అబూబకర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ ఎస్ బి) లో అర్హత సాధించారు. కేరళలోని ఎజిమ లలోని ఇండియన్ నావల్ అకాడమీలో కఠిన మైన శిక్షణ పొందారు. ఈ సంవత్సరం మే 31న పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్న ఆయన నావికాదళంలో అధికారిగా చేరారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన కఠోర శ్రమ, ఒకవైపు చదువుతో పాటు మరోవైపు క్రీడల్లోనూ రాణించడం వల్లనే తనకు ఈ అవకాశం లభించిందని అబూబకర్ పేర్కొన్నారు. తన జీవిత ప్రస్థానంలో స్కూలు, కళాశాల యాజమాన్యాల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అదేవిధంగా తన ఎదుగుదల, అనుకున్న లక్ష్యం చేరుకునే విషయంలో తల్లిదండ్రులు తనకు మార్గదర్శకులుగా వ్యవహరించారని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు అనుక్షణం కృషి పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించ గలం అన్నారు. యువత సైతం తన ఆలోచనలను సుసాధ్యం చేసుకోవడానికి అవసరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అబూబకర్ కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు, స్నేహితులు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలియజేశారు.

# బీద రైతుల కడుపు కొడుతారా..?- హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నా? కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినాయి రేవంత్ రెడ్డి? లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు. మీ రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టినవ్. మేము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టినవ్. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించినవ్. సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించినవ్. ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించినవ్. ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

రైతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతవ్. రైతులను కొట్టు.. కమిషన్లు పట్టు అనే విధంగా సాగుతుంది నీ పాలన. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తేంటో ప్రపంచం చూసింది..

మొదటి పేజీ తరువాయి

ఇక జూన్ 9తో ఎన్డీఏ-3 ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తవుతుంది. ఈ 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో వివరించాలని కేంద్రమంత్రులకు మోడీ సూచించారు. చేసిన పనులు, ప్రాజెక్టులు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అనవసరంగా గత ప్రభుత్వాలతో పోలికలు పెట్టుకోవద్దని కోరారు. ఆ సమయం అయిపోయింది.. ఇంకా పోలికలు పెట్టడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్ణయాలు తీసుకోవడానికి రోజులు పట్టేవని.. ఇప్పుడు అలా కాదని.. కేవలం 22 నిమిషాల్లోనే ఆపరేషన్ ముగించేసినట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటుందన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్లిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లో తీసుకెళ్లాలని మంత్రులకు సూచించారు. మన లక్ష్యాలు పెద్దవి.. సమయం తక్కువగా ఉందని.. అందుకే శ్రద్ధగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టుల్లో నాణ్యత, సామర్థ్యం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పాలని కోరారు. ప్రపంచం మనల్ని గమనిస్తోందని.. అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని సూచించారు.

ఇక అన్ని మంత్రిత్వ శాఖలు త్వరలో కొత్తగా నిర్మించిన సెంట్రల్ విస్టా సచివాలయానికి మారతాయని మోడీ వెల్లడించారు. దీంతో సమయం ఆదాతో పాటు మంత్రిత్వ సమన్వయం కూడా సానుకూలంగా ఉంటుందని వివరించారు.

ఎన్డీఏ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది. దీంతో మోడీ 11 ఏళ్ల పాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగడం విశేషం. ఇక 2027లో జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు. అనంతరం భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 22 నిమిషాల్లో 100 మంది ఉగ్రవాదులను హతమార్చారు. ఇక పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశారు. ఇలా త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ విజయవంతం అయింది.

# తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

## పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం

## సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు


మొదటి పేజీ తరువాయి



సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగా,మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ శ్రీ వి లచ్చి రెడ్డి గారు మరియు పూర్వ గ్రామ రెవెన్యూ అధికారు ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు గారితో ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని, భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

మొదటి పేజీ తరువాయి



ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం.

బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం.

మరికొందరు సీనియర్లు కూడా అక్కడే..!

ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో మావోయిస్టులకు మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. వారి సీనియర్ నాయకత్వాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టి.. కేంద్ర కమిటీ సభ్యుడిని ఎన్‌కౌంటర్ చేశాయి.

# ఇకపై అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణే..

**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరుగుతున్న మేధోమథన సదస్సు ముగింపు సభలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామని కీలక అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీములను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం ప్రతిష్ట విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా.. ఏర్పాటు చేసిన ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని, బాల్యవివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామసభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని, ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని వివరించారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలని, అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామన్నారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలన్నారు. అంగన్వాడి గదుల్లోని దేశ భవిష్యత్తు ఉందని, కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బందని కొనియాడారు. కరీంనగర్‌లో ప్రతి శుక్రవారం అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను హాజరును పెంచాలని అన్నారు.

# TGSRTC తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు



**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీజీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది.

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీజీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును TGSRTC ఆస్పత్రి బృందానికి మంత్రి

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీజీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు.

TGSRTC తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

# అమ్మ పేరుతో మొక్క నాటి కాపాడుకోవాలి..

## బండి సంజయ్ కీలక పిలుపు



**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు పెంపకమే పరిష్కారమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో తన కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అట్లాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు ఏక్ పేడ్ మా కే నామ్ నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని చెప్పారు.

# మల్లు రవిపై ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిస్తాం.. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక ప్రకటన



**న్యూస్ డెస్క్ ,05 జూన్ (కెరటం న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. క్షమశిక్షణ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్న నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి పై మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కు కంప్లైంట్ చేశారు. పార్టీ లైన్ క్రాస్ చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడితో కలిసి ఎంపీ తిరుగుతున్నాడని సంపత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజాగా మల్లు రవిపై ఇచ్చిన ఫిర్యాదులపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. మల్లు రవిపై ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కేడర్‌కు సూచించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఎక్కడా ఇవ్వడం లేదని చెప్పారు. కులగణన విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ప్లాస్టిక్ పై యుద్ధం చేద్దాం రండి

## ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర పిలుపు



**కొత్తగూడెం,05 జూన్ (కెరటంన్యూస్):** ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవడంలో భాగస్వామ్యం అవ్వాలని ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు డా" సీ హెచ్ భద్ర పిలుపునిచ్చారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర, కన్వీనర్ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ బి.ఎస్ భార్గవ్ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ బృందం, పర్యావరణ ప్రేమికులు, కార్యకర్తలు పాల్గొని ఆయా ప్రదేశాలలో మొక్కలు నాటడం హర్షణీయమని భద్ర కొనియాడారు. 2025-26 వరకు భూగోళం నుంచి ప్లాసిక్ కు విముక్తి కల్పించేలా మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్లాస్టిక్ వాడకంతో కాలుష్యం పెరిగిపోయి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. దీనివలం అనేక రకాల కొత్త కొత్త వ్యాధులు, సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు చెప్పారు. రసాయనిక ఎరువులతో రైతు పండించే పంటలు నుంచి ప్రతిరోజూ మానవుడు తీసుకునే ఆహార పదార్థాలలో 2 నుంచి 4 గ్రాముల మైక్రో ప్లాస్టిక్ కలుస్తుందని భద్ర తెలిపారు. తాగే మంచినీటి బాటిళ్లు, ఆహార పదార్థాలను ప్యాక్ చేయడానికి ఉపయోగించే మైక్రో ప్లాస్టిక్ లోపల వేడికి కరిగిపోయి ఆహారం కలుషితం అవుతుందని వివరించారు. ఇప్పటికే జరగాల్సిన నష్టం చేయి జారిపోయింది. ప్రతి ఒక్కరం బాధ్యతా యుతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి నిరంతరం అన్ని వేదికలు, వేడుకల మీద ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. లేకపోతే మనమందరం ఈ విపత్తులో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది." అని సంస్థ అధ్యక్షుడు భద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఇండియా బోర్డు మెంబర్ ఎండి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ మిట్టపల్లి రామకృష్ణ రాయలసీమ విభాగం అధ్యక్షులు, సునీల్ రెడ్డి, ప్రముఖ యువ కవి, రచయిత ఎంఎస్ ఆర్, ప్రపంచ పర్యావరణ సంస్థ పిఆర్ఓ చందు, సోషల్ మీడియా విభాగం తేజ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పుదరి శ్యామ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండు వేల మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. వివిధ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పర్యావరణ ప్రేమికులు, ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతామని ప్లాస్టిక్ రహిత భూగోళాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఛైర్మన్, ఎం డీ. ఎన్.బలరామ్ ప్రకటన




**సింగరేణి భవన్,05 జూన్ (కెరటంన్యూస్):** ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయంతో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్స్ ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని, అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారు చేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

# నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు సోదరుల ఆశీస్సులు



**మహబూబాబాద్ బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డిలతో కలిసి నూతన వధూవరులు అక్షయ-ఉపేందర్ లకు ఆశీస్సులు అందజేశారు. ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం తన వద్ద పనిచేసే సాత్విక్ చెల్లె అక్షయ పెళ్లికి పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరయ్యారు.దూదిగామ కవిత-రాజు దంపతుల ఏకైక కూతురు అక్షయ (సాత్విక్ చెల్లె)పెళ్లి కోమట్లగూడెం పైండ్ల స్వరూప-యాకయ్య ఏకైక కుమారుడు ఉపేందర్ తో ఇనుగుర్తిలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు, వేం రాంచంద్రారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# సోదరుడు మోహన్ గృహ ప్రవేశానికి ఎంపీ వద్దిరాజు హాజరు



**మహబూబాబాద్ బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ్ముడు మోహన్ తమ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం సత్యనారాయణ వ్రతం చేసి నూతనంగా కట్టిన గృహంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా వద్దిరాజు కమలమ్మ,వద్దిరాజు కిషన్ -శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు వెంకటేశ్వర్లు -పద్మ,శీలం సత్యనారాయణ -లక్ష్మీ, సంగిశెట్టి రాంమూర్తి -పద్మలు సత్యనారాయణ స్వామికి కొబ్బరికాయలు కొట్టి వద్దిరాజు మోహన్-వాసవిలకు పుష్పగుచ్ఛాలు అందజేసి తమ ఆశీస్సులు అందజేశారు, శుభాకాంక్షలు చెప్పారు. సత్యనారాయణ వ్రతానికి జే.ఎన్.సునీత,వద్దిరాజు శ్రీనివాస్, డాక్టర్ గంగుల గంగాభవాని,బోరిగం మాధవి, వద్దిరాజు నిఖిల్ చంద్ర, వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు అఖిల్, అఖిల-కైలాష్, వద్దిరాజు శివప్రీతమ్, వద్దిరాజు గిరినందన్ తదితర కుటుంబ సభ్యులు హాజరై వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు ధీరజ్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన చిరకాల అభిమాని నర్సయ్య



**మహబూబాబాద్ బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం తన పెద్దన్న వద్దిరాజు కిషన్, తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లుతో కలిసి చిరకాల అభిమాని లింగాల నర్సయ్య ఎలక్ట్రికల్ షాపును సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కొబ్బరికాయ కొట్టి నర్సయ్యకు మిఠాయి తినిపించి తన ఆశీస్సులు అందజేశారు. ఇటీవల తాను ప్రారంభించిన షాపును సందర్శించిన ఎంపీ వద్దిరాజును నర్సయ్య శాలువాతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి, వేం వాసుదేవరెడ్డి, కేసముద్రం సింగిల్ విండో ఛైర్మన్ ధీకొండ వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నారు.



# విపత్తు నివారణా చర్యలపై యస్.బి.ఐ.టి. లో సదస్సు



**ఖమ్మం ఎడ్యుకేషన్,05 జూన్ (కెరటంన్యూస్):** విపత్తు సమయంలో చేపట్టాల్సిన నివారణా చర్యలపై బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (యన్.డి.ఆర్.యఫ్), హైదరాబాద్ విద్యార్థులకు స్కూల్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి జాతీయ విపత్తు నివారణా సంస్థ ఇన్స్ట్రక్టర్ గౌతమ్, వారి బృందం మరియు జిల్లా విద్యాధికారి సామినేని సత్యనారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విపత్తు సమయం చెప్పిరాదని, అది జరిగిన వెంటనే స్పందించేందుకు యువత ముందుండాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యన్.డి. ఆర్. యఫ్ సేవాలను కొనియాడుతూ గత సంవత్సరం ఖమ్మం జిల్లా ఎదుర్కున్న ముంపులో జాతీయ బృందాలతో పాటు స్థానిక యువత అందించిన తోడ్పటును గుర్తుచేసుకున్నారు. అత్యవసర పరిస్థితులలో అందించాల్సిన సి.పి.ఆర్. వైద్య విధానాన్ని విద్యార్థులకు శిక్షణను అందించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. అగ్నిప్రమాదం, వరదలు మరియు భూకంపం వంటి విపత్కర పరిస్థితులలో అవలంబించాల్సిన కనీస ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన కలిగించామని, రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇటువంటి శిక్షణలు సామాన్య ప్రజలను అప్రమత్తంగా ఉంచుతుందని తద్వారా నష్ట నివారణను చేపట్టవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్. డి.ఆర్.యఫ్ ఇన్స్ట్రక్టర్ గౌతమ్, జిల్లా విద్యాధికారి సామినేని సత్య నారాయణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు అస్వస్థత

## గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ లో చికిత్స

## హుటాహుటిన హాస్పిటల్ కు చేరుకున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**హైదరాబాద్ బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో ఏఐజీ హాస్పిటల్ లో చేరారు అనే వార్త తెలియగానే బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హుటాహుటిన బయల్దేరి ఏఐజీ హాస్పిటల్ కు చేరుకున్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గోపీనాథ్ తో కలసి హాస్పిటల్ కు వెళ్లిన మాజీ ఎంపీ నామ అక్కడే ఉన్న మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కలసి వైద్యులతో మాట్లాడి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొని సమీక్షించారు.

# షెడ్యూల్ కులాల రైతుల జీవనోపాధి పెంచాలి

## ఎస్సీ రైతుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహణ



**ఖమ్మం టౌన్,05 జూన్ (కెరటంన్యూస్):** రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం నాడు రైతు వేదికలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రైతుల జీవనోపాధి అభివృద్ధి, ప్రభుత్వ విధానాలు మరియు పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ యూనివర్సిటీ డీన్ చీనా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్యాల (మహబూబాబాద్) ఉద్యాన పరిశోధన కేంద్రానికి చెందిన ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ ప్రశాంత్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ ఎం.వి. మధుసూదన్, ఉద్యాన శాఖ అధికారులు శ్రీమతి అనిత శ్రీ, నగేష్, వేణు, విష్ణు, శ్రావణి మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రైతులకు సేంద్రీయ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించబడింది. భూసార పరిశోధన, జీవశిలీంధ్రాల వినియోగం, నేల ఆరోగ్య నిర్వహణపై రైతులకు స్పష్టమైన మార్గనిర్దేశనం చేయబడింది. కార్యక్రమంలో భాగంగా, మొత్తం 70 మంది ఎస్సీ రైతులకు ట్రైకోడెర్మా విరిడి, అజటోబాక్టర్, వి.ఎ.ఎం., పి.ఎస్.బి., నీం పవర్ వంటి జీవశిలీంధ్రాలు మరియు సేంద్రీయ కారకాలు ఉచితంగా పంపిణీ చేయబడినవి. ఇవి పంటల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, నేలలో పోషకతత్వాన్ని పెంపొందించడం, మరియు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు పాల్గొన్న అధికారులకు, శాస్త్రవేత్తలకు మరియు రైతులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# మోడీ 11ఏళ్ల పాలనలో దేశం ఎంతో సాధించింది

### పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నెల్లూరి



**ఖమ్మం బ్యూరో,05 జూన్ (కెరటంన్యూస్):** నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో దేశం ఎంతో సాధించిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. నరేంద్రమోడీ ప్రధానిగా పదవి స్వీకరించి 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హెూటల్ మనర్వాగ్రాండ్‌లో ఆ పార్టీ జిల్లా కార్యశాల(స్టడీ సర్కిల్) గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యశాలకు హాజరైన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలను అమలు చేసిందని, దాంతో పాటు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో మోడీ తీసుకున్న నిర్ణయాలతో ప్రపంచదేశాల చూపు భారత్‌వైపు పడిరదన్నారు. కరోనా నియంత్రణలో మోడీ సాధించిన విజయం అద్వితీయమని, అటువంటి మహనీయుడు మనదేశ ప్రధానిగా ఉండటం గర్వనీయమని కొనియాడారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. ముఖ్యంగా మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ పేరుతో వీరోచిత యుద్ధాన్ని ప్రకటించి పాకిస్తాన్‌లాంటి ఉగ్రదేశాలను కట్టడి చేయడంలో మోడీ నిర్ణయానికి ప్రపంచ దేశాలు షల్యూట్ కొట్టాయని పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి ప్రమాణస్వీకారం చేసి నేటి 11ఏళ్లు పూర్తయిందని, దాంతో పాటు జూన్5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15 వరకు బిజెపి కార్యకర్తలు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. జూన్ 10%-%11 తేదీల్లో నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో సాధించిన విజయాలపై ప్రొఫెషనల్ మీట్లు, ఎగ్జిబిషన్లు నిర్వహించడంతో పాటు, 12, 14 జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సంకల్ప సభలు నిర్వహించాలని సూచించారు. జూన్ 23న దివంగత డా? శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ నిర్వహించాలని నాటి నుండి జూల్కె 6 వరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 11 మొక్కలు నాటి పర్యావరణ పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఎమర్జెన్సీ నిర్వహించి కోట్లాది మందిని ఇబ్బందులకు గురి చేసిన ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్‌ను ఎండగట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని, తద్వారా కాంగ్రెస్ వలన దేశ ప్రజలు పడ్డ ఇబ్బందులను సమాజానికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

### రాబోయేది బిజెపి ప్రభుత్వమే...నెల్లూరి

జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి విజయదుందిబి మోగిస్తుందని ఆపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీఆర్ ఎస్, కాంగ్రెస్ ల పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఇటీవల ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో దేశ ప్రజలకి బిజెపి పట్ల నమ్మకం పెరిగిందని అన్నారు. నరేంద్రమోడీ 11ఏళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలను ప్రజలకు తెలియపరచడం ద్వారా పార్టీ పటిష్టతకు కృషి చేయలని పిలుపినిచ్చారు. తెలంగాణలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో బిజెపి శ్రేణులు వికసిత భారత్ కోసం మోడీ చేస్తున్న కృషిని సమాజానికి తెలియపరచాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే అందుకు పునాది కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యశాఖలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంటేలా విద్యాసాగర్, కూసంపూడి రవీందర్, శీలం పాపారావు, ఈవీ.రమేష్, నున్నా రవి కుమార్, నంబూరి రామలింగే శ్వరరావు, అల్లిక అంజయ్య యాదవ్, శ్యాం రాథోడ్, బిజెపి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలు నాటిన కమిషనర్ వసంత




**జవహర్ నగర్,05 జూన్ (కెరటం న్యూస్):** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని నేడు మునిసిపల్ కార్యలయం నందు కమీషనర్ ఎన్ వసంత మునిసిపల్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం మరియు మునిసిపల్ అధికారులకు మహిళా సంఘాల వారికి మరియు సిబ్బందికి మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ మాధవ చారి, మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు ,ఆర్ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్ జూనియర్ అకౌంటెంట్ లు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్,మునిసిపల్ సిబ్బంది మరియు మెంఫా సి ఓ భార్గవి మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

# ‘పీకే’ సీక్వెల్‌కు సన్నాహాలు



**మూవీ న్యూస్,05 జూన్ (కెరటం న్యూస్):** బాక్సాఫీసు వద్ద రికార్డులు సృష్టించి.. సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న చిత్రం ‘పీకే’. రాజ్ కుమార్ హిరాణీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. విధు వినోద్ చోప్రా నిర్మించారు. సైన్స్‌ఫిక్షన్ కామెడీ డ్రామా నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ‘పీకే 2’ను తెరకెక్కించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు విషయమై రాజ్ కుమార్ హిరాణీతో ఆమిర్ చర్చలు చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా కోసం అభిజత్ జోషి కథను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. గ్రహాంతర వాసిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమిర్ ఈ సీక్వెల్‌లో రణ్‌బీర్‌కు మార్గనిర్దేశం చేసే గురువు పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ తర్వాత ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటించనుంది చిత్రబృందం.

# ఓవర్సీస్‌లో బుకింగ్స్ క్యాన్సిల్.. ‘హరిహర వీరమల్లు’ మళ్లీ వాయిదా పడినట్లేనా.!



**మూవీ న్యూస్,05 జూన్ (కెరటం న్యూస్):** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైనట్లు తెలుస్తుంది. ఎన్నో అంచనాల మధ్య జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ‘హరి హర వీర మల్లు’ చిత్రం మరోసారి వాయిదా పడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ.. కొత్త డేట్ ప్రకటిస్తూ.. ఈ సినిమాపై అభిమానుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతుండగా.. తాజాగా మరోసారి వాయిదా పక్కా అని తెలుస్తుంది. దీనికి సంబంధించి ఓవర్సీస్‌లో ఇప్పటికే ప్రారంభమైన అడ్వాన్స్ బుకింగ్స్ రద్దు అయినట్లు తెలుస్తుంది. ఓవర్సీస్ థియేటర్ల షెడ్యూల్స్ నుంచి కూడా ఈ చిత్రాన్ని తొలగించినట్లు సమాచారం.

ఈ సినిమా విడుదల వాయిదా పడడానికి గల ముఖ్య కారణం.. VFX పనులు ఆలస్యం అవ్వడంతో పాటు.. చిత్రయూనిట్ విడుదలకు ముందే ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. అలాగే సినిమాను కొనడానికి బయ్యర్లు కూడా ముందుకు రావట్లేదని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తుంది. అయితే ఈ వార్తలపై చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు ‘హరి హర వీర మల్లు’ సినిమాను జూన్ 12న విడుదల చేయకపోతే, అమెజాన్ ప్రైమ్ వీడియోతో చేసుకున్న ఓటీటీ డీల్ ప్రకారం నిర్మాతకు రూ. 20 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు కొత్త డేట్ కోసం విజయ్ దేవరకొండ రాబోతున్న జూలై 04న ఈ సినిమాను తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు

# హృదయ విదారకం.. తొక్కిసలాట ఘటనపై కమల్ హాసన్



**మూవీ న్యూస్,05 జూన్ (కెరటం న్యూస్):** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనపై తమిళ స్టార్ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ స్పందించారు. ఈ మేరకు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర బాధకు గురిచేసిందన్నారు. ‘బెంగళూరులో జరిగిన ఈ విషాదం హృదయ విదారకం. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను’ అంటూ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

కాగా, కన్నడ భాషపై కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గత వారం చెన్నైలో నిర్వహించిన ‘థగ్‌లైఫ్’ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. ‘కన్నడం.. తమిళం నుంచి పుట్టింది’ అని కామెంట్ చేశారు. ఆయన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఈ వివాదం వేళ.. బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కమల్ స్పందించడం ఆసక్తికరంగా మారింది.పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



# ఏఆర్ రెహమాన్‌కు సింగపూర్ అధ్యక్షుడి ప్రశంసలు

**మూవీ న్యూస్,05 జూన్ (కెరటం న్యూస్):** స్థానిక సింగపూర్ సంగీత కళాకారులతో కలిసి పనిచేసినందుకు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌ను సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం ప్రశంసించారు. రెహమాన్ దర్శకత్వం వహించిన మల్టీ-సెన్సరీ వర్చువల్ రియాలిటీ చిత్రం ‘లే మస్క్’ను గత నెలలో సింగపూర్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా దానికి సంబంధించిన ఫొటోలను తాజాగా సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు రెహమాన్. “ప్రెసిడెంట్ ధర్మన్‌ను కలవడం గౌరవంగా ఉంది. భాషతో సంబంధం లేకుండా సరిహద్దులు దాటి సింగపూర్ కళాకారులతో మరోసారి కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా. ‘లే మస్క్’ ప్రీమియర్‌లో మీరందరూ చూపిన ప్రేమకు ధన్యవాదాలు” అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.